క్లుప్తంగా

పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు



సాక్షి ప్రతినిధి, నిజామాబాద్ : నిజామాబాద్ నగర శివారు కాలూరు శ్రీనగర్‌లో పదో తరగతి ఫలితా ల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆదివారం బహుమతులు అందించారు. ఈ బహుమతులను కాలనీ అధ్యక్షుడు డాక్టర్ గురువారెడ్డి స్పాన్సర్ చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రొఫెసర్ సేర్ల దయానంద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



నిజామాబాద్‌నాగారం: పదో తరగతి, ఇంటర్ మీడియెట్ సెకండ్ ఇయర్‌లో ఉత్తమ ప్రతిభకనబర్చిన విద్యార్థులను నగరంలోని శ్రీలక్ష్మి చేయూత సేవా సమితి ఆధ్వర్యంలో సన్మానించారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఏడుగురు విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు రమణాచారి, లక్ష్మణ్, వేణుగోపాల్, బాలరాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

యాగశాల నిర్మాణానికి భూమిపూజ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని లక్ష్మీ గణపతి ఆలయ ప్రాంగణంలో ఆదివారం యాగశాల నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో అరుణ్ కుమార్ శర్మ, అంకం జగదీశ్ దంపతులు, సీతారామశాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి



సిరికొండ: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. మండలంలోని రామడుగులో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని కోరారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీని తక్షణమే చేయాలని అన్నారు. కల్తీ విత్తనాలు అరికట్టి, రైతులకు ఉచితంగా ఎరువులు విత్తనాలను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు వరదయ్య, రంగారెడ్డి, సుభద్ర, సతీశ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 3లక్షల ఎల్‌వోసీ అందజేత



డొంకేశ్వర్: అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డొంకేశ్వర్ మండలం నికాల్‌పూర్‌కు చెందిన గంట గంగాధర్‌కు మెరుగైన వైద్యం కోసం రూ. 3లక్షల ఎల్‌వోసీ అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి చొరవ తీసుకుని సీఎంతో మాట్లాడి ఎల్‌వోసీ ఇప్పించారని పార్టీ నికాల్‌పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుమన్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమ్‌నాయక్. సంతోష్ రెడ్డి, ముత్తెన్న తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన కేంద్రం కమిటీ ఎన్నిక

బోధన్: సాలూర మండల కేంద్రంలోని అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం (లైబ్రరీ) అభివృద్ధి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం లైబ్రరీ భవనంలో గ్రామ పెద్దలు, శాశ్వత సభ్యులు సమావేశమై చర్చించారు. నూతన అధ్యక్షుడిగా మల్లెపూల స్వామిగౌడ్, ఉపాధ్యక్షులుగా కరణం అశోక్‌బాబా, ఇల్తెపు రమేశ్, శివకాంత్ పటేల్, ప్రధాన కార్యదర్శిగా లింబూరి లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా వడ్ల దత్తురాం, నజీర్, ముఖ్య సలహాదారులుగా ఇల్తెపు శంకర్, మిద్దెల రాజు, సింగాడే పాండు, ఇల్తెపు బొర్ర గంగారాం, అల్లె రమేశ్‌ను ఎన్నుకున్నట్లు ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ తెలిపారు. సంగు మహరాజ్, కేజీ గంగారాం పాల్గొన్నారు.

కార్మికుల విధులపై ప్రత్యేక నిఘా

- ఒక్కో జోన్‌కు ప్రత్యేక అధికారి
- నేటి నుంచి 10 రోజుల పాటు తనిఖీలు



నిజామాబాద్‌నాగారం: మున్సిపల్‌లో జరుగుతున్న అక్రమాలు, అవినీతికి అంతులేకుండా పోతోంది. ఆ శాఖలో డీజిల్ కుంభకోణం బయటపడడంతో రూ. లక్షలు చేతులు మారినట్లు అధికారుల విచారణలో తేలింది. అంతేకాకుండా ఆయా జోన్‌లలో విధులు నిర్వహించే శానిటేషన్ కార్మికులు విధులకు రాకున్నా వచ్చినట్లు హాజరు వేసి కమీషన్లు తీసుకుంటున్నట్లు ఆరోపణలు రావడంతో మున్సిపల్ కమిషనర్ మంద మకరందు సీరియస్ అయ్యారు. ఇకపై ఆయా జోన్‌లకు ప్రత్యేక అధికారులను నియమించి తనిఖీలకు ఆదేశాలు జారీ చేశారు.

విధులకు రాకున్నా హాజరు

నగరంలో శానిటేషన్‌కు సంబంధించి ఆయా జోన్‌లలో సంబంధిత అధికారులు కమీషన్ల ఆశతో కార్మికులు విధులకు రాకున్నా వచ్చినట్లు హాజరు వేసి కమీషన్లు దండుకుంటున్నారు. గత కొన్నేళ్లుగా ఈ తంతు ఇలాగే కొనసాగుతోంది. శానిటేషన్ విభాగంలో ఆరు జోన్‌లకు సంబంధించి సుమారు 1200 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో ఒక్కో జోన్‌కు 10మంది వరకు రెగ్యులర్ ఉద్యోగులు కాగా, మిగత వారు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు. బదిలీ వర్కర్, రెగ్యులర్ ఉద్యోగులు విధులకు రాకున్నా ఆయా జోన్‌లకు సంబంధించిన అధికారులు అటెండెన్స్ వేస్తూ ప్రతి నెల రూ. వేలల్లో కమీషన్లు తీసుకుంటున్నారు. ఈ కమీషన్ల బాగోతం 'సాక్షి' దినపత్రికలో ప్రచురితం కావడంతో మున్సిపల్ కమిషనర్ ఆ శాఖపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపడుతున్నారు. ప్రత్యేక అధికారులను నియమించి శానిటేషన్‌లో జరుగుతున్న అక్రమాలు, అవినీతిని అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు.

ప్రత్యేక అధికారులతో తనిఖీలు

- నగరంలో 60 డివిజన్లు, 6 జోన్ కార్యాలయాలు ఉన్నాయి. ఒక్కో జోన్‌లో 10 డివిజన్లు ఉన్నాయి. ఈ ఒక్కో జోన్‌కు ప్రత్యేక అధికారిని నియమించి ప్రత్యేక తనిఖీలు చేపడుతూ వాస్తవ నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు.
- జోన్1 నాందేవాడకు అడిషనల్ కమిషనర్ శంకర్, జోన్2 గోల్‌హనుమాన్ పరిధిలో ఇంజినీరింగ్ సెక్షన్ ఈఈ మురళీమోహన్, జోన్3 పెద్ద బజార్ పరిధిలో డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్, జోన్4ఎ రాజీవ్‌గాంధీఆడిటోరియం పరిధిలో మున్సిపల్ కార్యదర్శి శ్రీపాద,
- జోన్4బి కంఠేశ్వర్ పరిధిలో సూపరింటెండెంట్ బాబు, జోన్5 అర్సపల్లి పరిధిలో రెవెన్యూ ఆఫీసర్ నరేందర్ కార్మికుల విధులపై తనిఖీలు చేపట్టనున్నారు. నేటి నుంచి వీరు 10 రోజుల పాటు ఉదయం 5 గంటలకే జోన్ కార్యాలయంలో కార్మికుల హాజరు పరిశీలించి, ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారో నివేదిక తయారు చేయనున్నారు.

నివేదిక తర్వాత చర్యలు

ప్రత్యేక అధికారులను ఆయా జోన్‌లకు కేటాయించాం. కార్మికులు ఎంతమంది విధులకు హాజరు అవుతున్నారో తెలుస్తుంది. ప్రత్యేక అధికారుల తనిఖీల నివేదిక తర్వాత అక్రమాలు జరిగితే తప్పనిసరిగా చర్యలు ఉంటాయి.

– మంద మకరందు, మున్సిపల్ కమిషనర్



ఇందల్వాయి మండలం చంద్రాయన్‌పల్లిలో బోనాలతో మహిళలు

ఘనంగా పోచమ్మ పండుగ

సిరికొండ/ధర్పల్లి/ఇందల్వాయి: పోచమ్మ తల్లి బోనాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సిరికొండ మండల కేంద్రంతో పాటు పెద్ద వాల్గోట్, న్యావనంది, మైలారం, నారాయణపల్లి, ధర్పల్లి మండల కేంద్రంతోపాటు హొన్నాజీపేట్, వాడి, ఇందల్వాయి మండలం చంద్రాయన్‌పల్లి తదితర గ్రామాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుకున్నారు.



పడకల్‌లో గంగనీళ్లను ఊరేగిస్తున్న గ్రామస్తులు

గ్రామ దేవతలకు జలాభిషేకం

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్‌లో వీడీసీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు ఆదివారం జలాభిషేకం చేశారు. గోదావరి జలాలను గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగించారు. గంగ నీటిని తీసుకువచ్చి గ్రామంలో ఊరేగించి ప్రత్యేక పూజలు చేశారు.

ఆధ్యాత్మికం



సిరికొండ మండలం పెద్ద వాల్గోట్‌లో..



ధర్పల్లి మండల కేంద్రంలో..



ధర్పల్లి మండల కేంద్రంలో..

ఘనంగా బీరప్ప ఆలయ వేడుకలు

నిజామాబాద్‌రూరల్: మండలంలోని తిర్మన్‌పల్లి శివారులో నూతనంగా నిర్మించిన బీరప్ప ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. కుర్మ సంఘం సభ్యులు ప్రతి ఇంటి నుంచి బోనాలు తీసి ఊరేగింపు చేపట్టారు. అగ్గు కళాకారులు నృత్యం ఆకట్టుకుంది. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీనివాస్, మోహన్, సంజీవ్, శేఖర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

గోసంగి విద్యార్థులు రాణించాలి

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, హాజరైన సంఘ సభ్యులు

నిజామాబాద్‌నాగారం: గోసంగి కులానికి చెందిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. నగరంలోని టీఎన్జీవోస్ భవన్‌లో గోసంగి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన విద్యార్థుల ప్రతిభ పురస్కారాల కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గోసంగి కులస్తుల వెనుకబాటును గుర్తించి సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి ఎస్సీ ఉపకులంలో ఒకటైన గోసంగిల అభివృద్ధికి కృషి చేశామన్నారు. ప్రత్యేక ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానమన్నారు. అనంతరం ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులను సన్మానించి మెమొంటో అందజేశారు. అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గందం రాజేశ్ మాట్లాడుతూ.. ఎస్సీలలో ఉన్న 57 ఉపకులాలకు అభివృద్ధి, అధికారం అందని ద్రాక్షగా మారిందన్నారు. స్వాతంత్య్రం వచ్చి 76 ఏళ్లు గడిచినా ఎస్సీలలో రెండు కులాలు తప్ప మిగతావి ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కార్యక్రమంలో గందం బుద్ధిరాజు, ఈర్నాల లక్ష్మణ్, పస్తం పరశురాం, ఈర్నాల వినోద్ కుమార్, కొండపల్లి గంగాధర్, వెంకటరమణ, క్లాం గంగాధర్, సదుల వీరేశం, గందం లింబాద్రి, కిశోర్, సంగయ్య, క్లాం రాములు, రాజేందర్ గిరి తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన వేతనాలు అందించాలి

ఆర్మూర్‌టౌన్: బీడీ కార్మికులకు పెరిగిన వేతనాలు ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు భూమన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య శివాజీ అన్నారు. పట్టణంలోని ఐఎఫ్‌టీయూ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీలు చుట్టే కార్మికులు, బీడీ ప్యాకర్లు, బట్టీవాలా, చెన్నివాలా, బీడీ చాటర్స్, ట్రిపిల్లర్, క్లర్క్‌లకు వివిధ కేటగిరిలకు చెందిన కార్మికులకు పెరిగిన వేతనాలను అందించాలన్నారు. బీడీ కార్మికుల ఐక్యతతోనే కూలీరేట్లు పెరిగాయని, కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధనకు పోరాటాలు చేయాలని కోరారు. బీడీ యాజమాన్యాలు పెరిగిన వేతనాలను మే 1 నుంచి అమలు చేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేపీ గంగాధర్, సహాయ కార్యదర్శి ఎం సుప్రియ, ఎస్ వెంకటేశ్ తదితరులులు పాల్గొన్నారు.

పిచ్చిమొక్కల తొలగింపు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి కమిటీ సభ్యులు స్వచ్ఛ కాలనీ సమైక్య కాలనీ కార్యక్రమంలో భాగంగా హనుమాన్ ఆలయ ప్రాంగణంలో పెరిగిన పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గోసికొండ అశోక్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ అందరికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. శివరాజ్ కుమార్, కొంతం రాజు, రాజ్‌కుమార్, శంకర్ పాల్గొన్నారు.

చదువులో రాణించి ఉన్నతస్థాయికి చేరాలి



అభిలాష్‌ను సన్మానిస్తున్న బడా రాంమందిర్ పీఠాధిపతి రామచంద్ర మహరాజ్

నిజామాబాద్‌నాగారం: విద్యార్థులు చదువులో రాణించి ఉన్నతస్థాయికి చేరాలని బడా రాంమఠ్ పీఠాధిపతి రామచంద్రమహరాజ్ అన్నారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం నగరంలోని అఖిల గీతా భారతీయ భగవద్గీత కేంద్ర ప్రచార మండలి గీతా భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలను అందజేశారు. కార్యక్రమానికి రామచంద్రమహరాజ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతిభాపురస్కారాలను అందజేయడం అభినందనీయమని అన్నారు. సంఘం అధ్యక్షుడు కిరణ్‌కుమార్ దేశ్‌ముఖ్, ప్రధాన కార్యదర్శి సురేశ్, కోశాధికారి పుల్కల్ రమేశ్, జనగామ చంద్రశేఖరశర్మ, మేడిచర్ల ప్రభాకర్‌రావు, మల్లికార్జున్, ఎల్ చంద్రశేఖర్, ఉదయ్ బోధన్‌కర్, మహిళా విభాగం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెజీషియన్ రంగనాథ్ ఇంద్రజాల ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకుంది.



అ'పూర్వ' సమ్మేళనం

నగరంలోని గాయత్రీనగర్‌లో ఉన్న అరుణోదయ ఉన్నత పాఠశాలలో 1998–99కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. నాటి మిత్రులు అందరూ ఒకే చోటికి చేరడంతో సంతోషం వ్యక్తం చేశారు. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం నాటి గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

– నిజామాబాద్‌అర్బన్/ నిజామాబాద్‌నాగారం

ముగిసిన శిక్షణ శిబిరం



నిజామాబాద్‌నాగారం: గంగాస్థాన్‌లోని రామకృష్ణ సేవా సమితి, రామకృష్ణ ధ్యాన మందిర్ వివేకానంద ఆడిటోరియంలో నిర్వహిస్తున్న వేసవికాల శిక్షణ శిబిరం ఆదివారం ముగిసింది. కార్యక్రమానికి రామకృష్ణ సేవా సమితి హైదరాబాద్ ఉపాధ్యక్షుడు పూజ స్వామి స్థితి కంఠనం మహరాజ్, గిరిరాజ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. శిబిరంలో నేర్చుకున్న అంశాలు జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. పిల్లలకు సాహిత్యం నేర్పించడం ఎంతో మంచిదన్నారు. సాయి ప్రసాద్, దీరెన్ కుమార్, గోపాల్, కృష్ణారెడ్డి, కిశోర్ యాదవ్, ప్రకాశ్ గౌడ్, చారి, డాక్టర్ రవితేజ, వసంత్ పటేల్, యువకులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,000	వెండి (కిలో)	91,500
22 క్యారెట్స్	67,340		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	40	గాజరుగడ్డ	30	50
బెండకాయ	25	50	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	50	75	దోసకాయ	15	30
దొండకాయ	25	50	ఆలుగడ్డ	25	40
బీర్నీసుకాయ	100	130	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	25	50
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	15	30	కరివేపాకు	40	70
మెంతికూర	50	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	80	చిక్కుడుకాయ	40	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్ (తెలుగు)- 10.45, 1.45,7.40,10.40
	ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్-(ఇంగ్లీష్)-4.45
స్క్రీన్-3	రాజు యాదవ్(తెలుగు)- 1.45, 4.40, 10.30, ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు) - 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్ (తెలుగు)- 1.15, ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్ (ఇంగ్లిష్) - 4.30, 7.45, 11.00
స్క్రీన్-2	శ్రీకాంత్ (హిందీ) - 1.15, రాజు యాదవ్(తెలుగు) - 4.15, ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్ (తెలుగు) - 6.55
స్క్రీన్-3	డర్టీ ఫ్లవర్ (తెలుగు) - 1.25, ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు) - 4.05, శ్రీకాంత్ (హిందీ) - 7.00, సీడీ (క్రిమినల్ ఆర్ డెవిల్ (తెలుగు) - 10.00
స్క్రీన్ -4	బిగ్ బ్రదర్ (తెలుగు) - 11.25, సిల్క్ సారీ (తెలుగు) - 2.00, రాజు యాదవ్ (తెలుగు) - 7.50, 10.30
దేవి	రాజు యాదవ్
నటరాజ్	ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్ (తెలుగు)
విజయ్	లవ్‌మీ(తెలుగు)

రోడ్డుపక్కనే బావులు.. ప్రమాదాలకు నిలయాలు

- ఇబ్బందుల్లో వాహనదారులు, ప్రజలు
- పట్టించుకోని అధికారులు





కేశ్‌పల్లిలో రోడ్డు పక్కన ఉన్న వ్యవసాయ బావి, సికింద్రాపూర్-కేశ్‌పల్లి వెళ్లే మార్గంలో..

జక్రాన్‌పల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామీణ రోడ్ల వెంబడి ఉన్న వ్యవసాయ బావులు ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని సికింద్రాపూర్ 44వ నంబర్ జాతీయ రహదారి నుంచి కేశ్‌పల్లి వరకు ఉన్న మూడు కిలోమీటర్ల దూరంలో ఆరు ప్రమాదకర వ్యవసాయ బావులు ఉన్నాయి. మండల కేంద్రం నుంచి పోలీస్‌స్టేషన్ మీదుగా మనోహరాబాద్ గ్రామానికి వెళ్లే ఆర్ అండ్ బీ రోడ్డు పక్కన పాడుబడ్డ వ్యవసాయ బావులు ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో ఈ రోడ్డు గుండా ప్రయాణించే పడకల్, మనోహరాబాద్, కలిగోట్, చింతలూర్, కొలిప్యాక్ గ్రామాల ప్రజలు, వాహనదారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మనోహరాబాద్ గ్రామానికి చెందిన కారు అదుపు తప్పి బావిలో పడిపోవడంతో కారులో ప్రయాణిస్తున్న ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. కానీ ప్రాణపాయం తప్పింది. కారు పూర్తిగా ధ్వంసమైంది. ఈ రోడ్డును ఆనుకొని ఇరువైపులా సుమారు నాలుగు వరకు ప్రమాదకర బావులు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. ఉపాధి హామీ పథకంలో పాడుబడ్డ బావులను పూడ్చాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఇరు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. నారాయణ్‌పేట్ నుంచి మునిపల్లి రోడ్డులో సుమారు ఐదు వరకు బావులు ఉన్నాయి. అర్గుల్ నుంచి అంకాపూర్ వెళ్లే దారిలో సైతం పాడుబడ్డ బావులు ప్రమాదకరంగా ఉండడంతో అటువైపు వ్యవసాయ తోటలకు వెళ్లే రైతులు భయం భయంగా ప్రయాణం సాగిస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ప్రమాదకర బావులను పూడ్చి వేయాలని ప్రజలు కోరుతున్నారు.

భయంతోనే ప్రయాణం చేస్తున్నాం



మనోహరాబాద్ నుంచి జ క్రాన్‌పల్లి మండల కేంద్రాని కి వెళ్లే దారిలో సుమారు ఎ నిమిది వరకు పాడుబడ్డ వ్యవసాయ బావులు ఉన్నా యి. రోడ్డు వెంబడి బావులు ఉన్నట్లు వాహనదారులకు దగ్గరికి వచ్చే వరకు కనిపించదు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉంది. పాడుబడ్డ బావులు ఉండడంతో భయం భయంతో ప్రయాణించాల్సి వస్తోంది.

– గంగారాం, రైతు, కేశ్‌పల్లి

తరచూ ప్రమాదాలు..



రోడ్డు పక్కన పాడుబడ్డ వ్యవసాయ బావులు ఉండడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కేశ్‌పల్లికి వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉంది. ఈ రోడ్డు ఇరుకుగా ఉండడంతో పెద్ద పెద్ద వాహనాలు ప్రమాదాలకు గురవతున్నాయి. రోడ్డు పక్కననే ఉన్న బావులను వెంటనే పూడ్చివేయాలి. వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలి.

– భాస్కర్, కేశ్‌పల్లి

అధికారులు చర్యలు తీసుకోవాలి



మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం ప్రజలు ఈ రోడ్డు వెంటే ప్రయాణిస్తుంటారు. రోడ్ల వెంబడి ఉన్న ప్రమాదకర బావులతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. ఉపాధి హామీ పథకం ద్వారా పాడుబడ్డ బావులను పూడ్చి వేయాలి. లేకపోతే ప్రత్యేకంగా నిధులు కేటాయించైనా బావులను పూడ్చి వేయాలి.

– సంతోష్, జక్రాన్‌పల్లి

